RNI NO : TELTEL/2023/88524

మెదక్ దినపత్రిక

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 277
మంగళవారం, సెప్టెంబర్ 22, 2026 , పేజీలు - 4 వెల : 2/-

మంచిమాట

తమ సమస్యలను నీతో పంచుకునే వారిని చిన్నచూపు చూడకు... నీకు చెప్పడం వారు అసమర్థులై కాదు, నీమీద నమ్మకంతో. సిరి

ఎల్3 కేటగిరీ లబ్ధిదారుల విషయంలో

స్పష్టతనిచ్చిన ప్రభుత్వం

రాయదుర్గంలో ఇందిరమ్మ టవర్స్‌కు శంకుస్థాపన

శేరిలింగంపల్లి :నియోజకవర్గం పరిధిలోని రాయదుర్గంలో 'ఇందిరమ్మ టవర్స్' నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. మల్కంచెరువు వెనుక భాగంలో 2.85 ఎకరాల విస్తీర్ణంలో ఈ టవర్స్‌ల నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులకు ఆయన ఇళ్ల కేటాయింపు పత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, అర్హులైన పేదలందరికీ ఇళ్లు అందేవరకు ఈ పథకం దశలవారీగా నిరంతరాయంగా కొనసాగుతుందని హామీ ఇచ్చారు. క్యూర్ పరిధిలోని ప్రతి నియోజకవర్గంలో లక్ష ఇళ్లను నిర్మించి తీరుతామని ఆయన స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పేదల సంక్షేమాన్ని విస్మరించి, ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తోందని విమర్శించారు. నగరానికి దూరంగా, నివాసయోగ్యం కాని ప్రాంతాల్లో గత ప్రభుత్వం ఇళ్లను నిర్మిస్తే, తమ ప్రభుత్వం అత్యంత విలువైన ప్రాంతాల్లోనే పేదలకు గృహవసతి కల్పిస్తోందని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా, కేవలం పేదరికాన్నే ప్రామాణికంగా తీసుకుని ఇళ్లను



కేటాయిస్తున్నామని తెలిపారు. రాబోయే నెల రోజుల్లో ప్రతి నియోజకవర్గంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం పనులు ప్రారంభిస్తామని ఈ సందర్భంగా ప్రకటించారు.విచారణలో అనర్హులుగా తేలిన ఎల్3 కేటగిరీ లబ్ధిదారుల విషయంలోనూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని మంత్రి వెల్లడించారు. ఇప్పటికే నిర్మాణం ప్రారంభించిన వారికి ప్రత్యేక అనుమతులు మంజూరు చేస్తామని, బేస్‌మెంట్ పూర్తి చేసిన ఇళ్లకు నిధులు విడుదల చేస్తామని చెప్పారు. అయితే, ఇళ్లు మంజూరై ఉండి, ఇప్పటి వరకు నిర్మాణం ప్రారంభించని అనర్హుల కేటాయింపులను రద్దు చేస్తామని, ఆ స్థానంలో అర్హులైన ఇతరులకు అవకాశం కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు.

ప్రతి గ్రామపంచాయతీని

మోడల్‌గా తీర్చిదిద్దాలి

హైదరాబాద్, సెప్టెంబర్ 21 :
ప్రతి గ్రామపంచాయతీని మోడల్ పంచాయతీగా తీర్చిదిద్దాలని తెలంగాణ మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లోని పంచాయతీ రాజ్ కమిషనర్ కార్యాలయంలో మంత్రి సీతక్క (సోమవారం) ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. అక్టోబర్ 2వ తేదీన గ్రామసభలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ ఏడాది చేపట్టాల్సిన పనుల ప్రణాళికపై సమీక్షించారు. ఈ సమావేశానికి స్పెషల్ సీఎస్ దానకిషోర్, ఇతర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై మంత్రి సీతక్క దిశానిర్దేశం చేశారు. ఎల్‌నినో తీవ్రత అందరికీ తెలుసునని.. ఈ పరిస్థితులపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.రూ. 50 లక్షల పనులు చేపట్టేలా ప్రణాళిక చేస్తున్నాం..అక్టోబర్ 2వ తేదీన గ్రామసభలు నిర్వహించి యాక్షన్ ప్లాన్‌పై తీర్మానాలను ప్రవేశపెట్టాలని మంత్రి సీతక్క మార్గనిర్దేశం చేశారు. ఆయా గ్రామాల వారీగా అవసరాలు, నిధుల ఆధారంగా అభివృద్ధి పనులు చేపట్టాలని ఆదేశించారు. ప్రాధాన్యం క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. ఈ ఏడాది పంచాయతీలకు వచ్చే అన్ని నిధులపై గ్రామసభల్లో చర్చించాలని ఆదేశించారు.



ఉపాధి హామీ కింద రూ.6,700 కోట్లను ఖర్చు చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో సగటున రూ.50 లక్షల పనులు చేపట్టేలా ప్రణాళిక చేస్తున్నామని చెప్పారు. ఉపాధి హామీ పనులు అడిగిన వారందరికీ కల్పించాలని సూచించారు.ఉపాధితో పాటు సామాజిక ఆస్తుల కల్పనపై దృష్టి సారించాలని మంత్రి సీతక్క ఆదేశించారు. జలసిరి కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్రస్థాయి అధికారులకు జిల్లాల వారీగా మానిటరింగ్ బాధ్యతలు అప్పగించాలని ఆదేశించారు. రెండు రోజుల పాటు జిల్లాల్లో అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని సూచించారు. ఈ సమావేశాలకే పరిమితం కాకుండా గ్రామస్థాయిలో పర్యటించాలని మంత్రి సీతక్క ఆదేశించారు.

కుప్పంలో సీఎం చంద్రబాబు సుడిగాలి పర్యటన..

వందల కోట్ల పనులకు శ్రీకారం



కుప్పం:తన సొంత నియోజకవర్గమైన కుప్పంలో పర్యటించిన సీఎం చంద్రబాబు నాయుడు, నియోజకవర్గాన్ని 'స్వర్ణ కుప్పం'గా తీర్చి దిద్దే దిశగా వందల కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఒకే రోజు పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవా లతో ఆయన పర్యటన బిజీబిజీగా సాగింది. పర్యటనలో భాగంగా రూ.10 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఆర్డీఓ, ఏఎస్పీ కార్యాలయాల భవనాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం కుప్పం మున్సిపాలిటీలో రూ.38 కోట్ల విలువైన వివిధ ప్రభుత్వ పనులకు భూమిపూజ నిర్వహించారు. రూ.3.30 కోట్లతో పూర్తిచేసిన సమీకృత ఘన వ్యర్థాల నిర్వహణ ప్లాంట్‌ను, మెటీరియల్ రికవరీ కేంద్రాన్ని ప్రారంభించారు. మల్లనూరులో 10 ఎకరాల విస్తీర్ణంలో రూ.2.70 కోట్లతో చేపట్టనున్న జూనియర్ కళాశాల నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. దీంతోపాటు వ్యవసాయ ఫీడర్ల కోసం ఉద్దేశించిన 15 మెగావాట్ల పీఎం కుసుమ్ సోలార్ ప్రాజెక్టులను కూడా ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ప్రకృతి సేద్యమే శ్రీరామరక్ష.. రైతులకు సీఎం పిలుపుఅనంతరం 'స్వర్ణ కుప్పం' పేరుతో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్న చంద్రబాబు, పలువురు లబ్ధిదారులతో నేరుగా సంభాషించారు. హంద్రీనీవా కాలువ ద్వారా లబ్ధి పొందిన రైతుతో మాట్లాడుతూ.. వ్యవసాయంలో రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని హితవు పలికారు. "వాతావరణ సమతుల్యం దెబ్బతినడం వల్లే ఎల్ నినో వంటి పరిస్థితులు ఏర్పడి వర్షాభావం నెలకొంది. దీనివల్ల కృష్ణా, గోదావరి నదులకు నీరు రాక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సేంద్రీయ ఎరువులు, బయోచార్ వంటి విధానాలతో భూసారాన్ని పెంచి, పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం.

22ఎ భూముల వ్యవహారం..

తెలంగాణ ప్రభుత్వానికి ఎన్‌హెచ్ఆర్సీ నోటీసులు

ఢిల్లీ, సెప్టెంబర్ 21 : తెలంగాణలో నెలకొన్న 22ఏ భూముల వ్యవహారంపై జాతీయ మానవ హక్కుల కమిషన్ (NHRC) కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ధరణి నుంచి భూ భారతి పోర్టల్‌కు మార్పు సమయంలో లక్షలాది ప్రైవేట్ పట్టా భూములు, ఇళ్ల స్థలాలు నిషేధిత జాబితా (22ఎ) లో చేరినట్లు ఎన్‌హెచ్ఆర్సీకి ఫిర్యాదులు అందాయి. ఎలాంటి ముందస్తు నోటీసులు, గెజిట్ నోటిఫికేషన్ లేకుండానే ఆస్తులను నిలిపివేయడంపై అడ్వకేట్ కరుపోతుల రేవంత్ ఎన్‌హెచ్ఆర్సీలో ఫిర్యాదు చేశారు.ఆస్తుల విక్రయాలు, తనఖా లావాదేవీలు నిలిచిపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు, మానసిక క్షోభను ఎదుర్కొంటున్నట్లు ఫిర్యాదులో ఆరోపించారు. అధికారుల ఏకపక్ష నిర్ణయాలతో మధ్యవర్తులకు, అవినీతికి పెద్దపీట వేస్తున్నారంటూ ఫిర్యాదులో కరుపోతుల రేవంత్ తీవ్ర ఆరోపణలు చేశారు. రాజ్యాంగ ఉల్లంఘనలపై అత్యవసర విచారణ జరిపి, నాలుగు వారాల్లోగా సమగ్ర నివేదికసమర్పించాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఎన్‌హెచ్ఆర్సీ ఆదేశించింది.

హెల్త్ ఇన్నోవేషన్స్‌కు తెలంగాణను

ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దుతాం

- 50 మంది రోగులకు ఉచిత ప్రొటోకాల్..
- డయాబెటిస్, మెటబాలిక్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి అవసరం..

హైదరాబాద్, సెప్టెంబర్ 21 :
హెల్త్ ఇన్నోవేషన్స్‌కు తెలంగాణను ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దుతామని మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. టెక్నాలజీతో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. (సోమవారం) హైదరాబాద్‌లో 'హోమా జవీజు 2026' జాతీయ సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా 'ది న్యూ పారాడైమ్' పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు.ప్రపంచంలోనే తొలి ఉచిత మెటబాలిక్ కాలిక్యులేటర్ యాప్ 'మెట్రిక్ ఎక్స్‌ప్లోరర్'ను ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల నుంచి 50 మంది రోగులకు ఉచిత ప్రొటోకాల్ అందిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. 'ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్' కార్యక్రమానికి తమ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. ఐటీ, ఫార్మా, లైఫ్ సైన్సెస్, స్టార్టప్‌లను హెల్త్‌కేర్‌తో అనుసంధానం చేస్తున్నామని వెల్లడించారు. హైదరాబాద్‌లో సమగ్ర హెల్త్ ఇన్నోవేషన్ ఎకోసిస్టం అభివృద్ధి చేస్తున్నామని చెప్పుకొచ్చారు.డయాబెటిస్, మెటబాలిక్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి అవసరమని మంత్రి తెలిపారు. లైఫ్‌స్టైల్ డేటా విశ్లేషణతో వ్యాధులను సమర్థవంతంగా ఎదుర్కొనే అవకాశం ఉందని వివరించారు. దీర్ఘకాలిక వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించాలని సూచించారు. హెల్త్‌కేర్ రంగంలో కొత్త ఆలోచనలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. వైద్య నిపుణులు, పరిశోధకులు ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు.



దానం నాగేందర్ అనర్హత పిటిషన్‌పై బుధవారం

సుప్రీంలో విచారణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21: ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత పిటిషన్‌ను విచారిం చేందుకు సుప్రీంకోర్టు అనుమతించింది. పార్టీ ఫిరాయింపుల కేసులో తెలంగాణ హైకోర్టు తనపై విధించిన అనర్హత వేటును సవాల్ చేస్తూ దానం నాగేందర్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై దానం తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి సుప్రీంకోర్టులో మెన్షన్ చేశారు. ఈ పిటిషన్‌ను సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం బుధవారం(సెప్టెంబర్ 23) విచారణ జరపనుంది. తెలంగాణ హైకోర్టు తీర్పుపై స్టే ఇవ్వాలని కోరుతూ దానం నాగేందర్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఇటీవల దానం నాగేందర్‌ను ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా తెలంగాణ హైకోర్టు ప్రకటించిన విషయం తెలిసిందే. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఖైరతాబాద్ నుంచి గెలిచిన దానం నాగేందర్.. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా సికింద్రాబాద్ నుంచి పోటీ చేశారు. ఈ నేపథ్యంలో దానంపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలంగాణ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ అంశాన్ని పరిగణలోకి తీసుకున్న హైకోర్టు.. దానంపై అనర్హత వేటు వేస్తూ తీర్పు ఇచ్చింది.



జూరాల ఆయకట్టు రైతాంగానికి

నీటిని విడుదల చేయాలి



మహబూబ్ నగర్, సెప్టెంబర్ 21:
కాంగ్రెస్ ప్రభుత్వంపై మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ ఆగ్రహం వ్యక్తం చేశారు. జూరాల ఆయకట్టు రైతాంగానికి తక్షణమే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. (సోమవారం) ఏబీఎన్-ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. ప్రస్తుతం రైతాంగం నీటి కోసం అల్లాడుతుంటే.. ఎండాకాలం బూచి చూపడం సమంజసం కాదని మండిపడ్డారు. జూరాలలో ఇప్పటికీ నీరు సమృద్ధి గానే ఉందని తెలిపారు. ఎండా కాలానికి ఇక్కట్లు వస్తే.. ఎగువన కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉందని.. అప్పుడు నీటిని విడుదల చేయించుకోవచ్చని సలహా ఇచ్చారు. ప్రస్తుతం కృష్ణా నదికి ఇంకా వరద వచ్చే అవకాశం కూడా ఉందన్నారు. రైతులు కూడా నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. రైతుల ఆందోళనకు అండగా నిలుస్తామని ఎంపీ డీకే అరుణ స్పష్టం చేశారు.జూరాల ప్రాజెక్ట్ కింద కాలువలకు సాగునీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జూరాల డ్యాం గద్వాల-ఆత్మకూరు రహదారిపై, కర్నూల్-గద్వాల రహదారిపై, కలెక్టరేట్ ముందు రైతులు ఆందోళన చేసిన విషయం తెలిసిందే. రైతుల ఆందోళనకు బీజేపీ నేతలు మద్దతు తెలియజేశారు. అంతేకాకుండా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఎంపీ డీకే అరుణ ఫోన్ చేసి పరిస్థితిని వివరించారు. జూరాల ఆయకట్టు రైతాంగానికి సాగునీటిని విడుదల చేయాలని.. సాగు చేసిన పంటలను కాపాడాలని వినతి చేశారు.

కేసీఆర్ చారిత్రక నిర్లక్ష్యంతోనే

నీటి ఎద్దడి:

హైదరాబాద్:జూరాల వద్ద రిజర్వాయర్ నిర్మించకపోవడం వల్ల 5.50 లక్షల ఎకరాలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని ఆవేదనగత బీఆర్ఎస్ ప్రభుత్వ అవగాహన రాహిత్యం, నిర్లక్ష్యపూరిత విధానాల వల్లే నేడు రాష్ట్రంలో నీటి నిల్వలు తగ్గి రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి దాపురించిందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అసెంబ్లీ ప్రాంగణంలోని మీడియా సెంటర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన... కేసీఆర్ హయాంలో కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను కేవలం 30 శాతానికే పరిమితం చేసి ఆంధ్రా ప్రాజెక్టులకు లబ్ధి చేకూర్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పోరాడి ఆ వాటాను 43 శాతానికి పెంచుకున్నామని స్పష్టం చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రారంభించిన కల్వకుర్తి, భీమా, నెట్టంపాడు ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లే పాలమూరు తీవ్రంగా నష్టపోయిందన్నారు. రూ.8 లక్షల కోట్ల అప్పులు చేసిన కేసీఆర్ పాలమూరు జిల్లాలో రిజర్వాయర్లను ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు. గట్టు వద్ద 20 టీఎంసీల రిజర్వాయర్ కడతానని చెప్పిన కేసీఆర్ ఒక్క రూపాయి కూడా విదుదల చేయలేదని విమర్శించారు. జూరాల వద్ద అదనపు రిజర్వాయర్ నిర్మించకపోవడం వల్లే ఈనాడు 5.50 లక్షల ఎకరాల ఆయకట్టు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.



సాయిస్ ఆక్సిస్ పాపా హోమ్స్‌లో ఘనంగా లడ్డూ వేలం పాట

- 1.67 లక్షలకు దక్కించుకున్న యెలపాటి విష్ణువర్ధన్ రెడ్డి
- గత ఎనిమిదేళ్లుగా ఐక్యతను చాటుతున్న గణేష్ నవరాత్రులు
- సొసైటీ సభ్యులు, స్థానికుల హర్షం

అమీన్‌పూర్, సెప్టెంబర్ 21:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని సాయిస్ ఆక్సిస్ పాపా హోమ్స్‌లో వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలు, ఆధ్యాత్మిక ఉత్సాహంతో ముగిశాయి. ఈ సందర్భంగా కాలనీ విల్లా ఓనర్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ మెయింటెనెన్స్ సొసైటీ మరియు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శనివారం రాత్రి నిర్వహించిన గణపతి లడ్డూ వేలం పాట అత్యంత ఉత్కంఠభరితంగా, హోరాహోరీగా సాగింది. ఈ వేలంలో పలువురు పోటీ పడగా, కాలనీకి చెందిన ప్రముఖులు శ్రీ యెలపాటి విష్ణువర్ధన్ రెడ్డి గారు అత్యధికంగా రూ. 1,67,000/- (ఒక లక్షా అరవై ఏడు వేల రూపాయలు) పలికి గణనాథుడి దివ్య ప్రసాద లడ్డూను దక్కించుకున్నారు. అనంతరం



సొసైటీ ప్రతినిధులు, నిర్వాహకులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి లడ్డూను అందజేశారు.భక్తితో పాటు ఐక్యతను పెంపొందిస్తోంది: ఉత్సవ కమిటీ సభ్యులు

ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. గత ఎనిమిది సంవత్సరాలుగా ఎలాంటి ఆటంకాలు లేకుండా కాలనీవాసుల ందరి సంపూర్ణ సహకారంతో గణేష్ నవరాత్రులను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. కేవలం పూజలకే పరిమితం కాకుండా, ప్రతి ఏటా సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదానాలు నిర్వహిస్తూ అందరినీ ఏకతాట



పైకి తీసుకువస్తున్నామని పేర్కొన్నారు. ఈ వేలంలో వచ్చిన మొత్తాన్ని కాలనీలోని సేవా, అభివృద్ధి కార్యక్రమాలకు మరియు ఉత్సవాల నిర్వహణకు సద్వినియోగం చేస్తామని వెల్లడించారు.గణనాథుడి ఆశీస్సులు లభించడం అదృష్టం: లడ్డూ విజేత విష్ణువర్ధన్ రెడ్డి

లడ్డూను దక్కించుకున్న అనంతరం శ్రీ యెలపాటి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. వినాయకుడి ప్రసాదాన్ని సొంతం చేసుకోవడం తమ కుటుంబానికి లభించిన గొప్ప అదృష్టంగా భావిస్తున్నామని హర్షం వ్యక్తం చేశారు. కాలనీలోని ప్రతి ఒక్కరి కుటుంబం ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో వర్ధిల్లాల ని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు .పండుగ వాతావరణం నెలకొంది: కాలనీవాసులుకాలనీవాసులు మాట్లాడుతూ.. ఎనిమిదేళ్లుగా సాగుతున్న ఈ సంప్రదాయం తమ విల్లా సొసైటీలో ఒక కుటుంబ వాతావరణాన్ని, పరస్పర ఆత్మీయతను నింపుతో ందని ఆనందం వ్యక్తం చేశారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయడం గర్వకారణమని చెప్పారు. ఈ కార్యక్రమంలో సొసైటీ పాలకమండలి సభ్యులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు, మహిళలు, యువకులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వేడుకలను విజయవంతం చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కమిటీ కృతజ్ఞతలు తెలియజేసింది.

దిల్‌సుఖ్ నగర్ లో గల వెంకటాద్రి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన వితరణ

- భారీగా పోటెత్తిన జనం సుమారు పదివేల మందికిపైగా అన్నదాన వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు

(మెదక్ టుడే 21 సెప్టెంబర్

అన్నదాన వితరణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న భాగ్యనగర్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు శశిధర్ రెడ్డి మరియు ఉపాధ్యక్షులు అయినటువంటి జైపాల్ రెడ్డి బిజెపి సీనియర్ రాష్ట్ర నాయకులు అయిన టువంటి సామా మల్లారెడ్డి సామా తిరుమలరెడ్డి గారి ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు స్వీకరించి అన్నదాన వితరణ కార్యక్రమం గురించి మాట్లాడుతూ అన్నదాన వితరణ విశిష్టత గురించి దాని యొక్క ప్రాముఖ్యత గణనాథుని మహిమాలను గురించి తెలుపుతూ ఏ విధంగా భక్తిశ్రద్ధలతో ఉండాలని భారతదేశ విశిష్టత మంచి చెడుల గురించి వివరించారు అంతేకాకుండా బిజెపి సీనియర్ నాయకులు అయినటువంటి సామా మల్లారెడ్డి



మరియు సామ తిరుమలరెడ్డి మాట్లాడుతూ గణనాథుని అన్నదాన వితరణ కార్యక్రమంలో ఏ జాగ్రత్తలు తీసుకోవాలి మరియు గణేష్ మండపంలో భజన కార్యక్రమాలు భావితరాలకు మన సాంప్రదాయ పద్ధతులను విధి విధానాలను ఏ విధంగా అలవర్చాలి సభ్య సమాజం పట్ల ఎలా మెదులుకోవాలని తెలుపుతూ యువత భావితరాలకు ఎలా ఆదర్శ నియమంగా నిలవాలని వెల్లడించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సుమారు 10000 మందికి పైగా అన్నదాన వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు

నేడు బీరంగూడలో శ్రీ వరసిద్ధి వినాయకుడి మహా అన్నదానం

- శివాలయం చౌరస్తా వద్ద 5 వేల మంది భక్తులకు ఏర్పాట్లు
- భక్తులకు ఇబ్బందులు కలగకుండా క్యూలైన్లు, ట్రాఫిక్ నియంత్రణ
- హాజరుకానున్న నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు

అమీన్‌పూర్, సెప్టెంబర్ 21:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలోని బీరంగూడ గుట్ట కమాన్, శివాలయం చౌరస్తా వద్ద కొలువుదీరిన శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నేడు మధ్యాహ్నం భారీ ఎత్తున మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. గత 15 సంవత్సరాలుగా కమిటీ సభ్యులంతా ఏకతాటిపై నిలిచి ఇక్కడ భారీ గణనాథుడిని ప్రతిష్ఠించి, నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఉత్సవాల్లో భాగంగా నేడు నిర్వహించే మహా అన్నదానంలో సుమారు 5 వేల మంది భక్తులకు సరిపడా భోజన వసతులు, ప్రసాద వితరణ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. స్వామివారి



దర్శనానికి, అన్నదానానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేకంగా క్యూలైన్లను ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా ప్రధాన రహదారిపై ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా కమిటీ సభ్యులే స్వయంగా పర్యవేక్షిస్తూ అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల ముఖ్య నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారని పేర్కొన్నారు. బీరంగూడ, అమీన్‌పూర్ పరిసర కాలనీల వాసులు, నియోజకవర్గ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించి ఈ అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిటీ నిర్వాహకులు మన స్ఫూర్తిగా కోరారు.

మధుర నగర్‌లో వైభవంగా గణనాథుని శోభాయాత్ర

- విగ్రహ దాతలు మచ్చ ఝాన్సీ - ఇంద్రసేనారెడ్డి దంపతులు
- రూ.80 వేలు పలికిన గణపతి లడ్డూ.. దక్కించుకున్న ప్రియా అరవింద్ రెడ్డి
- లడ్డూలు, సిల్వర్ కాయిన్ల వేలంతో రూ.3 లక్షలకు పైగా సమకూరిన నిధులు

అమీన్‌పూర్, సెప్టెంబర్ 21:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలోని బీరంగూడ డివిజన్ పరిధిలోని మధుర నగర్ కాలనీలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గత 16 ఏళ్లుగా కొనసాగుతున్న వినాయక నవరాత్రి ఉత్సవాలు ఈ ఏడాది కూడా అంగరంగ వైభవంగా జరిగాయి. కాలనీ ప్రెసిడెంట్ ఆర్. శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ రఘుపతి రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యుల పర్యవేక్షణలో ఏడవ రోజున స్వామివారి నిమజ్జన శోభాయాత్రను కాలనీవాసులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ ఉత్సవాల సందర్భంగా స్వామివారి దివ్య విగ్రహాన్ని కాలనీకి చెందిన మచ్చ ఝాన్సీ - ఇంద్రసేనారెడ్డి దంపతులు విరాళంగా అందించారు.



ఈ సందర్భంగా విగ్రహ దాతలు మాట్లాడుతూ.. కాలనీలో ఇంత ఘనంగా జరిగే వినాయక ఉత్సవాలలో స్వామివారి విగ్రహాన్ని అందించే భాగ్యం కలగడం తమ పూర్వజన్మ సుకృతమని, లంబోదరుడి అనుగ్రహం, ఆశీస్సులు ఉంటే ప్రతి సంవత్సరం కూడా స్వామివారి విగ్రహాన్ని తామే స్వయంగా అందజేస్తామని సంతోషం వ్యక్తం చేశారు. పోటాపోటీగా వేలం పాటలు: శోభాయాత్ర ప్రారంభానికి ముందు నిర్వహించిన గణపతి లడ్డూ, వెండి నాణేల (సిల్వర్ కాయిన్స్) వేలం పాట ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. మొదటి లడ్డూను కాలనీకి చెందిన ప్రియా అరవింద్ రెడ్డి దంపతులు రూ. 80,000 కు దక్కించుకున్నారు. అనంతరం నిర్వహించిన తొమ్మిది వెండి నాణేల వేలం పాటలోనూ భక్తులు పోటీపడి అత్యధిక ధరకు సొంతం చేసుకున్నారు. లడ్డూలు, సిల్వర్ కాయిన్ల వేలం ద్వారా మొత్తం రూ. 3 లక్షలకు పైగా నిధులు సమకూరాయని కమిటీ సభ్యులు వెల్లడించారు. ఈ మొత్తాన్ని వచ్చే ఏడాది జరగబోయే గణేష్ ఉత్సవాల నిర్వహణకు వినియోగిస్తామని కాలనీవాసులు తెలిపారు.ఘనంగా అన్నదానం:ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజున నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాన్ని అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ – ఉమారాణి దంపతులు తమ సొంత ఖర్చులతో విజయవ ంతంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా కాలనీ ప్రెసిడెంట్ ఆర్. శ్రీనివాస్, సెక్రెటరీ రఘుపతి రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు మాట్లాడుతూ.. కాలనీవాసుల ందరి ఐక్యమత్యంతో నవరాత్రి వేడుకలు ఘనంగా ముగిశాయని తెలిపారు. విగ్రహాన్ని బహూకరించిన మచ్చ ఝాన్సీ – ఇంద్రసేనా రెడ్డి దంపతులకు, మహా అన్నదా నం నిర్వహించిన నందారం నరసింహ గౌడ్ దంపతులకు, లడ్డూ ప్రసాదం మరియు సిల్వర్ కాయిన్లను వేలంలో దక్కించుకున్న భక్తులకు స్వామివారి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని, వారు ఆయురారో గ్యాలు, అష్టైశ్వర్యాలతో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం డప్పు చప్పుళ్లు, భజనల నడుమ కాలనీవాసులు స్వామివారిని ఘనంగా సాగన ంపి నిమజ్జనం పూర్తి చేశారు. ఈ కార్యక్ర మంలో మధురానగర్ కాలనీ వాసులు, కాలనీ ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు, యువ కులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రాఘవేంద్ర కాలనీ రోడ్ నెం.1 వరసిద్ధి వినాయక మండపం వద్ద అన్నదానం కార్యక్రమం

- ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్
- ఐక్యమత్యంతోనే ఉత్సవాల విజయవంతం: కమిటీ సభ్యులు

అమీన్‌పూర్, సెప్టెంబర్ 21:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

బీరంగూడ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీ రోడ్ నెంబర్-1లో వెలసిన వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రులు వైభవంగా కొనసాగుతున్నాయి. గత తొమ్మిది సంవత్సరాలుగా ఇక్కడ గణపతి నవరాత్రులను కాలనీవాసులు ఎంతో భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా సోమవారం కాలనీలో భారీ ఎత్తున మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం నందాం నరసింహ గౌడ్ చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా నందారం నరసింహ గౌడ్ మాట్లాడుతూ.. అమీన్‌పూర్, బీరంగూడ పరిధిలోని ప్రతి కాలనీలో ప్రజలు, యువత కలిసికట్టుగా భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహించడం ఎంతో సంతోషకరమని కొని యాడారు. ఇలాంటి పండుగలు, అన్నదాన కార్యక్రమాలు ప్రజలలో ఐక్యమత్యాన్ని, సోదర భావాన్ని, సేవాభావాన్ని మరింత పెంపొం దిస్తాయని పేర్కొన్నారు. ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులతో కాలనీల ప్రజలందరూ ఆయురా రోగ్యాలు,



సుఖసంతో షాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వరసిద్ధి వినాయక కమిటీ సభ్యులు మాట్లాడు తూ.. కాలనీవాసులందరి సహకారం, ఐక్యమత్యంతోనే గత తొమ్మిదేళ్లుగా ఉత్సవాలను ఇంత ఘనంగా జరుపుకోగలుగుతున్నామని తెలిపారు. కాలనీ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ విఘ్నేశ్వరుడిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. కాలనీ అభివృద్ధికి, ఉత్సవాల నిర్వహణకు ఎల్లవేళలా పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న సొసైటీ ప్రెసిడెంట్ ఎం. మల్లేష్ గారికి కమిటీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే తమ ఆహ్వానాన్ని మన్నించి అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ గారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర కాలనీ సొసైటీ ప్రెసిడెంట్ ఎం. మల్లేష్, వరసిద్ధి వినాయక కమిటీ సభ్యులు కె. జనార్దన్ రెడ్డి, శ్రీనివాస్ చారి, శ్రీకాంత్, రమేష్, కె. రాము, రాజకుమార్, ప్రవీణ్, అవినీ రెడ్డితో పాటు కాలనీ పెద్దలు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

భక్తిశ్రద్ధలతో గణనాథునికి వీడ్కోలు





- పోలీస్ కార్యాలయంలో ఘనంగా గణేష్ నిమజ్జనం.. రూ.29 వేలతో లడ్డూ సొంతం చేసుకున్న హెడ్ కానిస్టేబుల్ శంకర్

మెదక్,సెప్టెంబర్,21,మెదక్ టుడే న్యూస్:

మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్ఠించిన గణనాథునికి సోమవారం జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రజలందరికీ సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యాలు కలగాలని, పోలీస్ అధికారులు, సిబ్బంది చేపట్టే ప్రతి కార్యక్రమం విజయవంతంగా సాగాలని మహాగణపతిని ప్రార్థించినట్లు ఎస్పీ తెలిపారు.అనంతరం నిర్వహించిన గణపతి లడ్డూ వేలంపాటలో హెడ్ కానిస్టేబుల్ శంకర్ రూ.29,000లకు లడ్డూను సొంతం చేసుకున్నారు. ఏడు రోజులుగా విశేష పూజలు అందుకున్న గణనాథుని నిమజ్జనం లో భాగంగా ఎస్పీ శోభాయాత్రను ప్రారంభించారు.

పోలీస్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. డప్పు వాయిద్యాలు, కోలాటాలు, ఆటపాటలతో గణనాథునికి భక్తిశ్రద్ధలతో వీడ్కోలు పలికారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు సహకరించిన పోలీస్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులను ఎస్పీ అభినందించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐ సందీప్ రెడ్డి, ఆర్ఐ శైలేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఐక్యతకు ప్రతీక





- వరసిద్ధి వినాయక మండపం వద్ద ఘనంగా మహా అన్నదానం
- ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్

అమీన్‌పూర్,సెప్టెంబర్ 21:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని బీరంగూడ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీ రోడ్ నెంబర్-1లో వెలసిన వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రులు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. గత తొమ్మిది సంవత్సరాలుగా ఇక్కడ గణపతి నవరాత్రులను కాలనీవాసులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా కాలనీలో భారీ ఎత్తున మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ప్రతినిధులు, కాలనీవాసులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనం తరం నందారం నరసింహ గౌడ్ చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నందారం నరసింహ గౌడ్ మాట్లాడుతూ.. కాలనీవాసులంతా ఏకతాటిపై నిలిచి గత తొమ్మిదేళ్లుగా ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల మధ్య సోదరభావాన్ని, పరస్పర ప్రేమాభిమానాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో కాలనీ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కాలనీ సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న సొసైటీ ప్రెసిడెంట్ ఎం. మల్లేష్, కమిటీ సభ్యుల సేవలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర కాలనీ సొసైటీ ప్రెసిడెంట్ ఎం. మల్లేష్, దాసు యాదవ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, వరసిద్ధి వినాయక కమిటీ సభ్యులు కె. జనార్దన్ రెడ్డి, శ్రీనివాస్ చారి, శ్రీకాంత్, రమేష్, కె. రాము, రాజకుమార్, ప్రవీణ్, అవినీ రెడ్డితో పాటు కాలనీ పెద్దలు, మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

యాదాద్రిలో రెండు యూనిట్లు బంద్

దక్షిణ భారతదేశంలోనే రెండో అతిపెద్ద పవర్‌ప్లాంట్ యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (వైటీపీఎస్) సంక్షోభంలో పడింది. ఈ ప్లాంటలోని రెండు యూనిట్లు బంద్ అయ్యా యి. కొంతకాలం క్రితం వరకు యూనిట్-4 బంద్ కాగా, తాజాగా యూనిట్-3లో కూడా ఉత్పత్తి నిలిచిపోయింది. దీంతో ఒక్కో యూనిట్‌లో 800 మెగావాట్ల చొప్పున మొత్తం 1,600 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడింది. నడుస్తున్న నాలుగు యూనిట్లల్లో రెండు మాత్రమే ప్రస్తుతం వినియోగంలో ఉన్నాయి. ఉత్పత్తి నిలిచిపో యిన యూనిట్లు ఇప్పట్లో అందుబాటులోకి వచ్చే పరిస్థితి కనిపించడంలేదు. ప్లాంట్‌లో బొగ్గు సంక్షోభం తారస్థాయికి చేరింది. ప్రస్తుతానికి ఈ ప్లాంట్‌లో కేవలం నాలుగు రోజులకు సరిపడా బొగ్గు నిల్వలే ఉన్నాయి. కేంద్ర విద్యుత్తు సంస్థ (సీఈఏ)వ్యక్తమవుతున్నాయి.

గ్రీన్ మెడోస్ కాలనీలో ఘనంగా
వినాయక నవరాత్రి ఉత్సవాలు

- వైభవంగా 7వ రోజు మహా అన్నదానం -- 2500 మందికి పైగా భక్తుల హాజరు
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారుల నృత్యాలు, మహిళల కోలాటం
- ఈ నెల 25 (శుక్రవారం) సాయంత్రం స్వామివారి శోభాయాత్ర, లడ్డూ వేలం పాట





సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని స్థానిక గ్రీన్ మెడోస్ కాలనీలో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా 7వ రోజు కాలనీ ప్రాంగణంలో భారీ ఎత్తున 'మహా అన్నదాన కార్యక్రమం' నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాలనీవాసులతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి సుమారు 2,500 మందికి పైగా భక్తులు తరలివచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించారు. మారుమోగిన 'జై గణేశ' నామస్మరణ -- అలరించిన సాంస్కృతిక వేడుకలు: అన్నదాన అనంతరం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు కాలనీవాసులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కాలనీలోని చిన్నారులు ప్రదర్శించిన భక్తి నృత్యాలు, ఆటపాటలు చూపరులను మంత్రముగ్ధులను చేశాయి. మహిళలు సంప్రదాయ వేషధారణతో చేసిన కోలాటం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కాలనీ ప్రాంగణమంతా "జై గణేశా... శ్రీ గణేశా" అంటూ భక్తి నినాదాలతో మార్మోగింది. ప్రతిభ కనబరిచిన చిన్నారులను, వారిని ప్రోత్సహించిన తల్లిదండ్రులను కమిటీ సభ్యులు అభినందించారు. ఐక్యతకు ప్రతీక మా గ్రీన్ మెడోస్ కాలనీ: ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మరియు కాలనీవాసులు మాట్లాడుతూ.. "గ్రీన్ మెడోస్ కాలనీ ఎంతో విశాలమైనదే కాకుండా, ఇక్కడి ప్రజల మధ్య ఐక్యత అంతకంటే గొప్పది. ఎన్నో ఏళ్లుగా వినాయక నవరాత్రులే కాకుండా ప్రతి పండుగను, సామాజిక కార్యక్రమాన్ని కులమతాలకు అతీతంగా అందరం కలిసికట్టుగా ఒకే కుటుంబంలా జరుపుకుంటున్నాం. కాలనీవాసుల పూర్తి సహకారంతోనే ఇంతటి భారీ ఎత్తున ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తున్నాం" అని హర్షం వ్యక్తం చేశారు.. 25న అంగరంగ వైభవంగా శోభాయాత్ర -- లడ్డూ వేలం పాట: వినాయక నవరాత్రుల ముగింపు సందర్భంగా ఈ నెల 25 (శుక్రవారం) సాయంత్రం గణనాథుడి శోభాయాత్రను కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శోభాయాత్రకు ముందు ఎంతో విశిష్టమైన గణపతి మహా ప్రసాదం 'లడ్డూ వేలం పాట'ను నిర్వహించనున్నారు. అనంతరం బ్యాండ్ బాజాలు, తీన్మార్ డప్పు చప్పుళ్ళు, పిల్లల ఆటపాటలు, భక్తుల నృత్యాల నడుమ స్వామివారి నిమజ్జన శోభాయాత్ర అట్టహాసంగా సాగుతుందని తెలిపారు. ఈ మహోత్సవంలో కాలనీవాసులు, భక్తులు అధిక సంఖ్యలో కుటుంబ సమేతంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, లంబోదరుని కృపకు పాత్రులు కావాలని ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ మెడోస్ కాలనీ వాసులు, గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు, కాలనీ పెద్దలు, మహిళలు, యువకులు మరియు చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వందనపురి కాలనీలో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

- భక్తిపారవశ్యంలో ముంచెత్తిన చిన్నారుల భరతనాట్యం, మహిళల కోలాటాలు
- 24న స్వామివారి శోభాయాత్ర, లడ్డూ వేలం పాట





అమీన్‌పూర్, సెప్టెంబర్ 21 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని బీరంగూడ డివిజన్ పరిధిలోని వందనపురి కాలనీలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. గత 14 సంవత్సరాలుగా కాలనీవాసులంతా ఏకతాటిపై నిలిచి ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం రాత్రి స్వామివారి సన్నిధిలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అలరించాయి. అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు: చిన్నారులు ప్రదర్శించిన భరతనాట్య నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవగా, కాలనీ మహిళలు లయబద్ధంగా ఆడిన కోలాటాలు భక్తి వాతావరణాన్ని నింపాయి. భక్తులంతా "శ్రీ గణేశా.. జై గణేశా.." అంటూ చేసిన జయజయధ్వానాలతో కాలనీ పరిసరాలు మార్మోగాయి.

24న నిమజ్జనోత్సవం - ప్రత్యేక ఆకర్షణగా లడ్డూ వేలం:

ఈ నెల 24వ తేదీ గురువారం నాడు గణనాథుడి శోభాయాత్ర, నిమజ్జనోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ ప్రతినిధులు వెల్లడించారు. ఈ సందర్భంగా నిర్వహించే గణేష్ లడ్డూ, వెండి నాణేల (సిల్వర్ కాయిన్స్) వేలంపాటకు భక్తుల నుంచి భారీ స్పందన లభిస్తోంది. వందనపురి లడ్డూ ప్రసాదం దక్కించుకుంటే సకల శుభాలు కలుగుతాయని, గతంలో లడ్డూ దక్కించుకున్న భక్తుడికి అమెరికాలో ఉద్యోగం రావడం ఇక్కడి ప్రసాద విశిష్టతకు నిదర్శనమని నిర్వాహకులు తెలిపారు. ఈ నిమజ్జన శోభాయాత్రకు చుట్టుపక్కల కాలనీల ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కాలనీవాసులు కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు, మహిళలు, యువకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆదిభట్లలో అక్రమ నిర్మాణాల దందా

- రెండంతస్తులకు అనుమతులు.. ఆరంతస్తుల వరకు నిర్మాణాలు?
- ంసిడెన్షియల్ అనుమతులతో కమర్షియల్ కార్యకలాపాలు..
- అధికారుల మౌనంపై అనుమానాలు





ఆదిభట్ల,సెప్టెంబర్,21, మెదక్ టుడే న్యూస్:

ఆదిభట్ల సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనల ప్రకారం రెండంతస్తులకు అనుమతులు తీసుకుని నాలుగు, ఐదు, ఆరు అంతస్తుల వరకు నిర్మాణాలు చేపడుతున్నారనే ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. అనుమతులకు, క్షేత్రస్థాయిలో జరుగుతున్న నిర్మాణాలకు మధ్య వ్యత్యాసం ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు ఎందుకు స్పందించడం లేదన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రెసిడెన్షియల్ నిర్మాణాలకు అనుమతులు తీసుకుని కొన్ని చోట్ల కమర్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. దీనివల్ల పార్కింగ్, ట్రాఫిక్, డ్రైనేజీ, అగ్నిమాపక భద్రత వంటి అంశాలపై సమస్యలు తలెత్తే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

శ్రీ మిత్ర ఎంక్లేవ్‌లో నిర్మాణాలపై ఆరోపణలు

ఆదిభట్ల పోలీస్ స్టేషన్ సమీపంలోని శ్రీ మిత్ర ఎంక్లేవ్‌లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. అనుమతులు ఎన్ని అంతస్తులకు ఉన్నాయి వాస్తవంగా ఎన్ని అంతస్తులు నిర్మిస్తున్నారు భవనాలను ఏ అవసరానికి వినియోగిస్తున్నారు అనే అంశాలపై అధికారులు సమగ్రంగా తనిఖీ చేయాలని స్థానికులు కోరుతున్నారు.

టీసీఎస్ క్యాంపస్ నిర్మాణాలపైనా ప్రశ్నలు

ఆదిభట్ల పరిధిలోని టీసీఎస్ క్యాంపస్ నిర్మాణాలకు సంబంధించి కూడా అనుమతులు, నిర్మాణ విస్తీర్ణం, భవన వినియోగంపై స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.

మంజూరైన అనుమతులకు అనుగుణంగానే నిర్మాణాలు జరిగాయా? అన్నది అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు.

నోటీసులు లేవు.. చర్యలు లేవు?

అక్రమ నిర్మాణాలపై నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి, నిర్మాణాలను నిలిపివేసి, అవసరమైన చర్యలు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ.. ఆదిభట్ల సర్కిల్‌లో మాత్రం అక్రమ నిర్మాణాలపై చర్యలు కనిపించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ఆరోపణలపై ఉన్నతాధికారులు స్పందించి సమగ్ర తనిఖీ నిర్వహించాలని కోరుతున్నారు. అనుమతులకు మించి ఆరంతస్తుల నిర్మాణాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు నిజమా అధికారుల తనిఖీలో వాస్తవాలు వెలుగులోకి వస్తాయా? అన్నది వేచి చూడాల్సి ఉంది.

భర్తను హత్య చేసిన భార్యకు జీవిత ఖైదు

- పకడ్బందీ దర్యాప్తు.. బలమైన సాక్ష్యాధారాలతో నిందితురాలికి శిక్ష
- శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్



మెదక్,సెప్టెంబర్,21,మెదక్ టుడే న్యూస్:

మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2021లో జరిగిన హత్య కేసులో నిందితురాలికి జిల్లా ప్రధాన న్యాయస్థానం జీవిత ఖైదుతో పాటు రూ.6,000 జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ తెలిపారు. ఎస్పీ వివరాలు వెల్లడిస్తూ.. పార్మిబండ గ్రామానికి చెందిన మురళికి, మనోహరాబాద్‌కు చెందిన విజయలక్ష్మితో సుమారు 22 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కొంతకాలంగా భార్యాభర్తల మధ్య కుటుంబ విషయాలపై తరచూ వివాదాలు జరుగుతుండటంతో మనోహరాబాద్ పోలీస్ స్టేషన్‌లో పలుమార్లు కౌన్సెలింగ్ నిర్వహించారు. గ్రామ పెద్దల సమక్షంలో కూడా పంచాయతీలు నిర్వహించి ఇరువురికి నచ్చజెప్పారు. మురళికి సుమారు 18 నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో కాలు విరగడంతో అప్పటి నుంచి పనికి వెళ్లకుండా ఇంటి వద్దే ఉంటున్నాడు. ఈ విషయమై భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి. ఈ క్రమంలో 15.03.2021 రాత్రి మురళి మంచంపై నిద్రిస్తున్న సమయంలో విజయలక్ష్మి రోకలిబండతో అతనిపై దాడి చేయడంతో తీవ్రంగా గాయపడి మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు 16.03.2021న అప్పటి మనోహరాబాద్ ఎస్ఐ రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అప్పటి దర్యాప్తు అధికారి తూప్రాన్ సీఐ స్వామిగౌడ్ పూర్తి స్థాయిలో సాక్ష్యాధారాలను సేకరించి న్యాయస్థానంలో ఛార్జిషీట్ దాఖలు చేశారు. ప్రస్తుత దర్యాప్తు అధికారి వెంకట రాజాగౌడ్, ప్రస్తుత మనోహరాబాద్ ఎసై సుభాష్ గౌడ్ సాక్షులను న్యాయస్థానంలో ప్రవేశపెట్టి కేసు విచారణను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేష్ బలమైన వాదనలు వినిపించారు. పూర్తి సాక్ష్యాధారాలను పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ నిందితురాలికి జీవిత ఖైదుతో పాటు రూ.6,000 జరిమానా విధించారు. కేసు విచారణలో కోర్టు లైజన్ అధికారులు ఎస్ఐ విఠల్, కానిస్టేబుల్ రవీందర్ గౌడ్, సీడీఓ మహిపాల్ రెడ్డి సహకరించారు. నిందితురాలికి శిక్ష పడేలా సమర్థవంతంగా దర్యాప్తు చేసి, పటిష్ఠమైన సాక్ష్యాధారాలను న్యాయస్థానంలో సమర్పించిన దర్యాప్తు అధికారులు, కోర్టు లైజన్ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

అభివృద్ధి, సంక్షేమంలో మెదక్‌ను ఆదర్శంగా నిలుపుతాం

- నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యం
- స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు




మెదక్,సెప్టెంబర్,21, (మెదక్ టుడే న్యూస్)

మెదక్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలపాలన్నదే తన లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులను ప్రభుత్వం నుంచి తీసుకువస్తున్నామని తెలిపారు. సోమవారం మెదక్ పట్టణంలోని మంజీరా గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రేషన్ కార్డు పేద కుటుంబాలకు ఎంతో కీలకమైన పత్రమని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందేందుకు ముఖ్యమైన ఆధారమని పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొత్త రేషన్ కార్డుల జారీ విషయంలో నిర్లక్ష్యం జరిగిందని ఎమ్మెల్యే ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం అర్హులైన కుటుంబాలను గుర్తించి స్మార్ట్ రేషన్ కార్డులు అందించే ప్రక్రియ చేపట్టిందన్నారు. మెదక్ పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్య, వైద్యం తదితర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులు చేపడతామని, అభివృద్ధి--సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కానుగు రాధిక భూపతిరాజు, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, తహసీల్దార్ లక్ష్మణ్ బాబు, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్మార్ట్ రేషన్ కార్డు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్--2026పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

- అక్టోబర్ 25లోపు ప్రక్రియలన్నీ పూర్తి చేయాలి
- ఫారం-6, 7, 8 దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి: రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి






మెదక్, సెప్టెంబర్ 21, మెదక్ టుడే న్యూస్:

ఎస్ఐఆర్--2026 ప్రక్రియలో భాగంగా రానున్న 30 నుంచి 40 రోజులు ప్రత్యేక దృష్టి సారించి, అన్ని ప్రక్రియలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్--2026పై సమీక్షించారు. మెదక్ జిల్లా కలెక్టరేట్ నుంచి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రతిమా సింగ్ సమావేశంలో పాల్గొన్నారు. ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని, నోటీసులు జారీ చేసిన అనంతరం తదుపరి చర్యలను వెంటనే చేపట్టాలని సుదర్శన్ రెడ్డి సూచించారు. దరఖాస్తులను చివరి నిమిషం వరకు పెండింగ్‌లో ఉంచకుండా ముందుగానే పరిష్కరించాలని స్పష్టం చేశారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై వచ్చిన అభ్యంతరాలను కూడా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని తెలిపారు. ప్రతి బీఎల్ఓకు నిర్దిష్ట లక్ష్యాలు కేటాయించి, వారి పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అక్టోబర్ 25లోపు ఎస్ఐఆర్--2026కు సంబంధించిన అన్ని ప్రక్రియలను పూర్తి చేయాలని, చివరి 10 రోజులను అవసరమైన సవరణలు, ఇతర ప్రక్రియల కోసం కేటాయించుకోవాలని సూచించారు. బీఎల్ఓ స్థాయిలో ఐదు రోజులకు మించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను జిల్లా కలెక్టర్లు క్రమం తప్పకుండా సమీక్షించాలని ఆదేశించారు. ఫారం-6 సమర్పించే సమయంలో డిక్లరేషన్ ఫారంతో పాటు అవసరమైన పత్రాలను సమర్పించేలా అర్హులైన ఓటర్లకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఓటర్లకు జారీ చేసే నోటీసులను బీఎల్ఓలు మాత్రమే పంపిణీ చేయాలని స్పష్టం చేశారు. వయోవృద్ధులు, దివ్యాంగులు, విదేశాల్లో ఉన్న ఓటర్ల తరఫున వారి కుటుంబ సభ్యులు విచారణకు హాజరై సంబంధిత పత్రాలను సమర్పించవచ్చని తెలిపారు. అనంతరం కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఫారం-6, 7, 8 దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్--2026 ప్రక్రియలో నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని, నోటీసుల జారీ, విచారణ, దరఖాస్తుల పరిష్కారాన్ని ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా వేగవంతం చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మెదక్ ఆర్డీఓ రమాదేవి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ గఫర్ తదితరులు పాల్గొన్నారు.

పంటలను ఎండబెడుతున్న పాపం కాంగ్రెస్‌దే ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి



సూర్యాపేట : రైతులకు పంటలను దూరం చేస్తున్న పాపం కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలం నూర్జహన్ పేట, గూడెపుకుంట తండా గ్రామాలలో ఎండిన పంటపొలాలను సందర్శించారు. రైతులతో ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకొని మీడియాతో మాట్లాడారు. ఏ గ్రామంలో చూసినా పండల ఎకరాలు ఎండిపోయినయ్. కాలం పరిస్థితి చూసే రైతులు సగం పొలాలే నాటుపెట్టుకున్నరు. అందులోనూ సగం పైన పంటలు ఎండిపోయే పరిస్థితి ఉందన్నారు. అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడు నోట్లో శని ఉన్నట్లుగా పరిస్థితి మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. నీళ్లు, కరెంట్ పుష్కలంగా ఉన్నా కాంగ్రెస్‌కు పాలన చేతకాక పంటలు ఎండబెట్టుకోవాల్సిన దుస్థితి దాపురించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరెంటును కూడా సరిగ్గా ఇవ్వలేక మోటర్లు కాలిపోయే దుస్థితి నెలకొంది. రైతుల పట్ల రేవంత్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. పంటలు చేతికొచ్చే సమయంలో కావాలనే పంటలను ఎండబెడుతున్నరు. రైతులను ఇబ్బంది పెట్టిన ఏ ప్రభుత్వం ముందుకు సాగలేదన్నారు. ఈ రాష్ట్రానికి కాంగ్రెస్ దయ్యం, రేవంత్ భూతం పట్టింది. ఆ దయ్యాలు, భూతాలను ఎట్లా వదిలించాలో రైతులకు తెలుసన్నారు. ప్రశ్నిస్తే తప్ప ఈ ప్రభుత్వానికి కనికరం ఉండదు. కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రాన్ని సాధించుకొని పదేండ్లు సస్యశ్యామలంగా పంటలు పండించుకున్నం. మరో మారు పంటలు కాపాడుకునేందుకు పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని, మంత్రులను హెచ్చరిస్తున్నా.. ఇదే పరిస్థితిలో కొనసాగిస్తే రైతులు మీ వెంట పడటం ఖాయమన్నారు. కెసిఆర్, కేటీఆర్, హరీశ్ రావు మీద, నా మీద దాడులు చేస్తే ఎండిపోయిన పొలాలు మర్చిపోతయా? మీ డైవర్షన్ పాలిటిక్స్ తో ప్రజల ఇబ్బందులు తొలిగిపోతాయా? అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని పంటలకు నీళ్లు, కరెంట్ పై దృష్టి పెడితే మంచిది.

లేదంటే ప్రజల పక్షాన బీఆర్ఎస్ పోరాడుతుందని హెచ్చరించారు.

కేసీఆర్ ఫామ్‌హౌస్ చుట్టూ కొనసాగుతున్న భూసర్వే.. రంగంలోకి రెవెన్యూ అధికారులు

ఎర్రవల్లి: ఎర్రవల్లిలో భూములపై కొనసాగుతున్న రెవెన్యూ సర్వే సర్వే నంబర్ 325పై అధికారుల ప్రత్యేక దృష్టి మొత్తం 388 ఎకరాల భూముల పరిశీలన శాటిలైట్ మ్యాపింగ్‌తో భూముల హద్దుల పరిశీలన ఆక్రమణలని తేలితే భూముల స్వాధీనానికి చర్యలు సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్ పరిసర భూములపై రెవెన్యూ అధికా రులు సర్వే కొనసాగిస్తున్నారు. ఎర్రవల్లితో పాటు వెంకటాపూర్, వరదరాజుపూర్ సరిహద్దుల్లో ఉన్న భూములను క్షుణ్ణంగా పరిశీ లిస్తున్నారు. ఆదివారం సెలవు కావడంతో నిలిచిన సర్వే.. సోమ వారం ఉదయం తిరిగి ప్రారంభమైంది.సర్వే నంబర్ 325 పరిధిలో ఉన్న ప్రభుత్వ, అసైన్డ్ భూములపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. మొత్తం 388 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ భూముల్లో ప్రభుత్వ భూమి ఎంత? అసైన్డ్ భూమి ఎంత? ప్రస్తుతం ఎవరి అధీనంలో ఉంది? ప్రైవేటు పట్టా భూము లు ఎంతమేర ఉన్నాయి? అనే వివరాలను సేకరిస్తున్నారు. అసిస్టెంట్ డైరెక్టర్ సుదర్శన్ రాథోడ్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ సేవ్యానాయక్, గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ, స్థానిక తహసీల్దార్లతో కూడిన ప్రత్యేక బృందాలు సర్వేలో పాల్గొంటున్నాయి. శాటిలైట్ మ్యాపింగ్, ఆధునిక సాంకేతికతతో పాటు పాత రెవెన్యూ రికార్డులను పరిశీలిస్తూ భూముల హద్దులను నిర్ధారిస్తున్నారు. సర్వే నంబర్ 35 పరిధిలో భూములు ఉన్న 100 మందికి పైగా రైతుల కు ఇప్పటికే అధికారులు నోటీసులు ఇచ్చారు. పట్టాదార్ పాస్‌పు స్తకాలు, ఇతర యాజమాన్య పత్రాలతో సర్వే ప్రాంతానికి రావాల ని సూచించారు.ఫామ్‌హౌస్ పరిసర భూముల కేటాయింపులు,



ధరణి రికార్డుల్లో అక్రమాలపై ఇటీవల అసెంబ్లీలో చర్చ జరిగిన నేపథ్యంలో ఈ విచారణ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. సర్వే పూర్తయ్యాక సమగ్ర నివేదికను ఉన్నతాధికారులకు, ప్రభుత్వానికి అందజేయనున్నారు. ప్రభుత్వ లేదా అసైన్డ్ భూములు

పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబం అడ్డగోలుగా దోచుకుంది



హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన చేస్తూ ప్రజల మద్దతు పొందుతుంటే 22ఏ అంటూ రాజకీయాలు చేస్తున్నారని బీఆర్ఎస్‌పై టీపీసీసీ సీనియర్ నేత రమ్యారావు మండిపడ్డారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబం అడ్డగోలుగా దోచుకుందని విమర్శించారు. సోమవారం గాంధీ భవన్‌లో మీడియాతో ఆమె మాట్లాడారు. 'మాకు వందల ఎకరాలు ఉన్నాయని కేటీఆర్ అంటున్నారు. నేను కేసీఆర్ సొంత అన్న బిడ్డను. కేటీఆర్ ఆరోపిస్తున్నట్లుగా ఆ వందల ఎకరాలలో మా భూమి ఎక్కడ ఉంది? నేను, కవిత ఇద్దరం ఇంటి వాళ్లం. మేము కాకుండా సంబంధంలేని సంతోష్ రావు కేసీఆర్ దగ్గర ఎందుకు ఉంటున్నాడు? ఆయన అడ్డగోలుగా సంపాదించి నన్ను, కవితను ఇంటి నుంచి బయటకు పంపిస్తే నువ్వు (కేటీఆర్) ఎందుకు మౌనంగా ఉంటున్నావు? నీకు సంతోష్ బినామీనా? ఎందుకు భయపడుతున్నావు?' అని రమ్యారావు వ్యాఖ్యానించారు.సంతోష్ రావుకు 2013లో క్వారీలో 25 శాతం వాటా ఉండేదని, 2015లో బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రాజెక్టులో ముంపుకు గురైందంటూ సంతోష్ ఇంటి వాళ్లందరూ ఇళ్ల పట్టాలు తీసుకున్నారని ఆమె ఆరోపించారు. కుదురుపాక గ్రామానికి సంబంధం లేని వారు కూడా ప్లాట్లు తీసుకున్నారని విమర్శించారు. కుదురుపాక గ్రామంలో ఒక్క సంతోష్ రావు, ఆయన కుటుంబ సభ్యులు కలిసి 8 ప్లాట్లు తీసుకున్నారని ఆమె ఆరోపించారు. '2018లో సంతోష్ రావుకు రాజ్యసభలో అవకాశం ఇచ్చారు. ఆ సందర్భంగా సంతోష్ ఒక్క ప్లాట్‌ను మాత్రమే అఫిడవిట్‌లో చూపించారు. 8 ప్లాట్లు తీసుకుని ఒక్క ప్లాటే ఎలా చూపించారు? 200 గజాల భూమిని కూడా వదలకుండా అడ్డగోలు అక్రమాలకు పాల్పడ్డారు. అంతేకాకుండా కుదురుపాక గ్రామంలో మెయిన్ రోడ్డులో బాధితుల భూములను అడ్డగోలుగా కొన్నాడు' అని రమ్యా రావు పేర్కొన్నారు

హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద ఉద్రిక్తత.. నిమజ్జనానికి అనుమతి ఇవ్వాలంటూ నిరసన.

హైదరాబాద్: నగరంలోని ట్యాంక్ బండ్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ట్యాంక్ బండ్‌పై గణేశ్ విగ్రహాల నిమజ్జనానికి అనుమతి ఇవ్వకపోవ డాన్ని నిరసిస్తూ భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ప్రతినిధులు ఆందోళ నకు దిగారు. నిమజ్జనంపై ఆంక్షలు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ట్యాంక్ బండ్ వద్ద బైఠాయించారు. నిరసనలో భాగంగా అక్కడ చుట్టూ ఏర్పాటు చేసిన బారికేడ్లను ఉత్సవ సమితి ప్రతినిధులు తొలగించారు. వారిని



పోలీసులు అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. ఈ క్రమంలో పలువురు పోలీసులు కిందపడిపోయారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా ట్యాంక్ బండ్‌పై గణేశ్ నిమజ్జనానికి అనుమతి ఇవ్వాల్సిందేనని భాగ్యనగర్ ఉత్సవ సమితి ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు. బారికేడ్లను తొలగించిన అనంతరం వారు అక్కడే బైఠాయించి నిరసన కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమై ట్యాంక్ బండ్ పరిసరాల్లో భారీగా మోహరించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా భద్రతను కట్టుదిట్టం చేశారు. కాగా, గణేశ్ నిమజ్జనం వేళ ట్యాంక్ బండ్ వద్ద ఆంక్షలపై ఉత్సవ సమితి అభ్యం తరం వ్యక్తం చేస్తోంది. నిమజ్జన కార్యక్రమానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినప్పటికీ, ట్యాంక్ బండ్ వద్ద సంప్రదాయబద్ధంగా నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా ట్యాంక్ బండ్ వద్ద నిరసనకు దిగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

తెలంగాణ రైతులకు అలర్ట్.. సెప్టెంబర్ 30లోగా ఈ పని పూర్తి చేయాలి!

హైదరాబాద్ : తెలంగాణ రైతులకు ప్రభుత్వం కీలక సూచన చేసింది. ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాలని స్పష్టం చేసింది. రైతులకు ప్రత్యేక గుర్తింపు కల్పించడంతో పాటు ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, రాయితీలు సులభంగా అందించేందుకు ఈ విధానాన్ని తీసుకొచ్చారు. ఇందులో నమోదు చేసుకున్న ప్రతి రైతుకు ప్రత్యేకమైన ఫార్మర్ ఐడీ వస్తుంది.రైతుల నమోదు కోసం సెప్టెంబర్ 22 నుంచి 30వ తేదీ వరకు గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సమయంలో అధికారులు గ్రామాల్లోకి వచ్చి రైతుల రిజిస్ట్రేషన్ చేస్తారు. అక్కడే రైతులు తమ వివరాలను నమోదు చేసుకోవచ్చు. అలాగే మండలంలోని వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) వద్ద లేదా మీ సేవ కేంద్రంలోనూ రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఉంది.ఇప్పటికే ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకున్న రైతులు మళ్లీ నమోదు చేసుకోవాల్సిన అవసరం లేదు. రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత వచ్చే ఫార్మర్ ఐడీ నంబర్‌ను జాగ్రత్తగా గుర్తుపెట్టుకోవాలి. పీఎం కిసాన్, రైతు భరోసా వంటి పథకాలకు ఈ ఐడీ అవసరం అవుతుంది.రిజిస్ట్రేషన్‌కు ఏం కావాలిఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు



చేసుకోవడానికి ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌బుక్, ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్ అవసరం.ఫార్మర్ ఐడీతో ఏం ఉపయోగం?ఫార్మర్ ఐడీ ఉంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు, సేవలు, రాయితీలు, సబ్సిడీలు పొందేందుకు ఉపయోగపడుతుంది. బ్యాంకుల ద్వారా పంట రుణాలు పొందడంలోనూ ఇది సహాయపడు తుంది. ఎరువుల బుకింగ్‌కు ఉపయోగించే ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫర్టిలైజర్ యాప్‌లోనూ ఇది అవసరం. వరి, పత్తి, మొక్కజొన్న, కంది వంటి పంటలకు కనీస మద్దతు ధర పొందే ప్రక్రియ లోనూ ఫార్మర్ ఐడీ ఉపయోగపడుతుంది. ఫార్మర్ ఐడీ ఎలా తెలుసుకోవాలి?
ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులు తమ ఫార్మర్ ఐడీని ఆన్‌లైన్‌లో తెలుసుకోవచ్చు. ముందుగా ఫార్మర్ రిజిస్ట్రీ అధికారిక వెబ్‌సైట్‌ను తెరవాలి. ఆధార్ నంబర్ ఆప్షన్‌ను ఎంచుకోవాలి. మీ ఆధార్ నంబర్‌ను నమోదు చేయాలి. ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్‌కు వచ్చిన ఓటీపీని ఎంటర్ చేసి సబ్మిట్ చేస్తే మీ ఫార్మర్ ఐడీ నంబర్ స్క్రీన్‌పై కనిపిస్తుంది.
కాబట్టి ఇప్పటికే నమోదు చేసుకోని రైతులు సెప్టెంబర్ 30లోగా ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ప్రభుత్వం సూచిస్తోంది.

మద్దూర్‌లో జగదీశ్ రెడ్డి ఫామ్‌హౌస్ పరిశీలించిన టీకాంగ్ నేతలు

హైదరాబాద్ : బీఆర్ఎస్ నేతలకు చెందినవని ఆరోపిస్తూ, ఆ భూముల నిజాలు నిగ్గుతేల్చేందుకు కాంగ్రెస్ నేతలు గత మూడు రోజులుగా బృందంగా పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా నాలుగోరోజు హస్తం పార్టీ ప్రజాప్రతినిధుల నిజనిర్ధారణ బృందం రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం మద్దూర్ చేరుకున్నారు. నాలుగోరోజు క్షేత్రస్థాయి భూముల పరిశీలనలో భాగంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు పర్యటించారు.గత ప్రభుత్వంలో అవినీతి అక్రమాలు, భూ కబ్జాలు జరిగాయని అవి ప్రజలకు చూపించేందుకే వెళ్తున్నామని కాంగ్రెస్ ప్రజా ప్రతినిధుల బృందం వెళ్లడించింది. ప్రజాభవన్ నుంచి బయలుదేరిన నిజనిర్ధారణ కమిటీ సభ్యులు బీఆర్ఎస్? నేతలపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రజా భవన్ నుంచి బస్సులో బయలుదేరారు. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డికి సంబంధించిన భూములను ప్రజలకు చూపిస్తామని తెలిపారు. మద్దూర్‌లో 50 ఎకరాల్లో జగదీశ్‌రెడ్డి ఫామ్‌హౌస్ ఉందని, 50 ఎకరాల్లో ఇనామ్ భూములు ఉన్నాయని కాంగ్రెస్ నేతల ఆరోపించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని జగదీశ్‌రెడ్డి చెరువు కాల్వలు కాజేశారని వెల్లడించారు. జగదీష్ రెడ్డి 50 ఎకరాల భూమి ఫామ్ హౌస్ మ్యాప్ కాంగ్రెస్ ప్రజా ప్రతినిధుల



బృందం విడుదల చేసింది. ఇందులోనే 11 ఎకరాల ఇనామ్ భూములు ఉన్నట్లు ఆరోపించారు. ఇవాల్టి కాంగ్రెస్ ప్రజా ప్రతినిధుల నిజనిర్ధారణ కమిటీ పర్యటన ముగిసింది.కాంగ్రెస్ నేతలు విడుదల చేసిన ఫామ్ హౌస్ మ్యాప్లోజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్ చుట్టూ ఉన్న 300 ఎకరాల అసైన్డ్ భూమిని పేదలకు ఎందుకు పంచి ఇవ్వలేదని చామల కిరణ్? కుమార్ రెడ్డి ప్రశ్నించారు. ఉన్నది పేదలకు పంచి ఇవ్వాలని గతంలో నాయకులు ఆలోచించేవారని, కొట్టాడి తెచ్చుకున్న తెలంగాణలో మాత్రం దోచుకుంటు న్నారని విమర్శించారు."కేసీఆర్ ఫామ్‌హౌస్ చుట్టూ ఉన్న 300 ఎకరాల అసైన్డ్ భూమిని పేదలకు ఎందుకు పంచి ఇవ్వలేదు. ఉన్నది పేదలకు పంచి ఇవ్వాలని గతంలో నాయకులు ఆలోచించేవారు. కొట్టాడి తెచ్చుకున్న తెలంగాణ లో మాత్రం దోచుకుంటున్నారు. ఉద్యమ సమయంలో లేని ఆస్తులు అధికారంలోకి వచ్చాక ఎలా వచ్చాయి?. 162/223 సర్వే నెంబర్‌లో 50 ఎకరాలు ఎక్కడి నుంచి సంపాదించారు?. బలిదానాలతో వచ్చిన తెలంగాణలో ఫామ్‌హౌస్ సంస్కృతి తీసుకొచ్చారు. 50 ఎకరాల్లో ఇనామ్ భూములు ఉన్నాయి. ఈ ఫామ్‌హౌస్‌లో ఇనామ్ భూములు ఉంటే పేదలకు పంచాలి"

బండ్లగూడ ఆర్టీవో ఆఫీసులో ఏసీబీ ఆకస్మిక తనిఖీలు.. ముగ్గురు అధికారులపై సస్పెన్షన్ వేటు



హైదరాబాద్, సెప్టెంబర్ 21 : బండ్లగూడ ఆర్టీవో ఆఫీసులో ఏసీబీ అధికారులు (సోమవారం) ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఆర్టీవో అధికారులపై ఆయా వాహనదారుల నుంచి పలు ఫిర్యాదులు అందడంతో ఏసీబీ రంగంలోకి దిగినట్లు సమాచారం. తమ దగ్గర సరైన కాగితాలు ఉన్నా ఆర్టీవో కార్యాలయం చుట్టూరా తిప్పుకుంటున్నారని వాహనదారులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలాగే, కానిస్టేబుల్ అరుణ్ కార్యాలయంలోని చాంబర్‌లో నగదు లెక్కిస్తున్న వీడియో దృశ్యాలు రికార్డయ్యాయి.నగదు లెక్కిస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ క్రమంలోనే ఏసీబీ అధికారుల సోదాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఆర్టీవో అధికారులను ఏసీబీ బృందం ప్రశ్నిస్తోంది. ఆర్టీవో కార్యాలయంలో గంటకు పైగానే సోదాలు కొనసాగుతున్నాయని సమాచారం. ఏసీబీ అధికారులు ఆయా ఫైళ్లను నిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. తనిఖీలు పూర్తయిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడయ్యే

ట్యాంక్‌బండ్ వద్ద తీవ్ర ఉద్రిక్తత.. పోలీసులతో ఉత్సవ సమితి ఘర్షణ.. బారికేడ్లు తొలగింపు!

హైదరాబాద్: హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై గణేశ్ విగ్రహాల నిమజ్జనం అంశం మరోసారి తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. హుస్సేన్‌సాగర్‌లో ట్యాంక్ బండ్ వైపు విగ్రహాల నిమజ్జనానికి అనుమతి లేదంటూ అధికారులు ఏర్పాటు చేసిన ఆంక్షలను వ్యతిరేకిస్తూ భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ఆందోళనకు దిగింది. ఈ క్రమంలో ఉత్సవ సమితి ప్రతినిధులకు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం,



తోపులాట చోటుచేసుకున్నాయి. దీంతో ట్యాంక్‌బండ్ పరిసరాల్లో హైటెన్షన్ వాతావరణం నెలకొంది.వివరాల్లోకి వెళితే.. ట్యాంక్‌బండ్‌పై నిమజ్జనాలకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఉత్సవ సమితి ప్రతినిధులు అక్కడ బైఠాయించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ జీహెచ్ఎంసీ ఏర్పాటు చేసిన కొన్ని బారికేడ్లను తొలగించేందుకు ప్రయత్నించారు. వారిని పోలీసులు అడ్డుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ తోపులాటలో కొందరు పోలీసులు కిందపడిపోయినట్లు సమాచారం. అప్రమత్తమైన ఉన్నతాధికారులు అదనపు బలగాలను మోహరించి పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు.మరోవైపు తెలంగాణ హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగానే పర్యావరణ పరిరక్షణ కోసం హుస్సేన్‌సాగర్‌లో, ముఖ్యంగా ట్యాంక్‌బండ్‌పై ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీఓపీ) విగ్రహాల నిమజ్జనాన్ని నియంత్రిస్తున్నట్లు జీహెచ్ఎంసీ, పోలీసు అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఇందులో భాగంగానే టఇక్కడ నిమజ్జనం నిషిద్ధమంటూ ఫ్లెక్సీలను కూడా పెట్టారు.అయితే, ప్రభుత్వం ప్రత్యామ్నాయ ప్లాట్లపై దృష్టి సారించింది. ఎన్టీఆర్ మార్గ్, పీపుల్స్ ప్లాజా, నెక్లెస్ రోడ్ ప్రాంతాల్లో మట్టి, పర్యావరణ హిత విగ్రహాల నిమజ్జనం కోసం క్రేన్లను సిద్ధం చేస్తున్నారు. పీఓపీ విగ్రహాల కోసం ప్రత్యేకంగా కృత్రిమ కొలనులను (బేబీ పాండ్స్) ఏర్పాటు చేస్తున్నారు.

పెద్దాసుపత్రుల్లో రోగుల కష్టాలు - రాత్రుల్లో చుక్కలు చూపిస్తున్న వైద్యులు

హైదరాబాద్: హైదరాబాద్‌కు చెందిన ఓ గర్భిణికి అర్ధరాత్రి పురిటి నొప్పులు రావడంతో వెంటనే నిలోఫర్ ఆస్పత్రికి తరలించారు. ఆమెను అత్యవసర విభాగంలో చేర్చారు. నొప్పులతో అవస్థలు పడుతోందని ఆమె కుటుంబ సభ్యులు వైద్య సిబ్బంది దృష్టికి తీసుకెళ్లారు. అయితే సమాచారమిచ్చి 45 నిమిషాలు గడుస్తున్నా, వారి నుంచి ఎలాంటి స్పందనా లేదు. అక్కడి వైద్య సిబ్బంది ఎవరూ పట్టించుకోలేదు. దీంతో ఆందోళన చెందిన కుటుంబసభ్యులు ఆమెను దగ్గరిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్య సిబ్బంది తక్షణం స్పందించింది. వెంటనే చికిత్స చేయడంతో ఆమె పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. నిలోఫర్‌లోనే ఉంచితే ఆమె పరిస్థితి ఏమయ్యేదని కుటుంబ సభ్యులు వాపోతున్నారు.రోగులకు చుక్కలు చూపిస్తున్న వైద్యులు ఈ తరహాలోనే తాజాగా నిమ్స్ ఆస్పత్రిలోని అత్యవసర విభాగంలో చేరిన ఓ రోగికి సేవలందించడంలో ఆలస్యం చేశారు. దీంతో రోగి కుటుంబసభ్యులు వైద్యులను నిలదీశారు. అది వివాదంగా మారి చివరకు పోలీసుల కేసు వరకు వెళ్లింది. గాంధీ,



ఉస్మానియా, నిలోఫర్, పేట్లబుర్జు తరతర ఆస్పత్రుల్లో అర్ధరాత్రి సమయాల్లో వైద్య సేవలు అవసరమైతే రోగులకు చుక్కలు కనిపిస్తున్నాయి. సరైన సమయానికి చికిత్స అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు గత కొంతకాలంగా వినిపిస్తున్నాయి.అందుబాటులో ఉండని సీనియర్ వైద్యులు సాధారణంగా రాత్రి వేళలో సీనియర్ వైద్యుల పర్యవేక్షణలో సేవలం దించాల్సి ఉంటుంది. అయితే పలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో జీనియర్లపైనే ఈ భారం పడుతోంది. సీనియర్ వైద్యులు జూనియర్లకు ఈ బాధ్యతలప్పగించి చేతులు దులుపుకుంటున్నారు. ఈ కారణంగా పీజీలు, రెసిడెంట్ వైద్యులపై ఈ పని భారం పడుతోంది. ఈ నేపథ్యంలోనే కొన్నిసార్లు వైద్య సేవల్లో ఏమాత్రం జాప్యం జరిగినా రోగుల కుటుంబీకులు వైద్య సిబ్బందితో వాగ్వా దాలకు దిగుతున్నారు.ఈ నేపథ్యంలోనే పలు ఆస్పత్రుల్లో గొడవలు జరుగుతున్నా యి. ఇలాంటి సమయాల్లో సీనియర్ వైద్యులు అందుబాటులో ఉంటే సర్దుబా టు చేసే వీలుంటుంది. ఓ వైపు పని ఒత్తిడి, మరోవైపు ఈ తరహా గొడవల కారణంగా విధుల్లో ఉన్న పీజీలు, రెసిడెంట్లు అవస్థలు పడుతున్నారు. ఈ ప్రభావం రోగుల సేవలపై పడుతోంది. ఆస్పత్రుల్లో రోగులకు అందుతున్న సేవలు, సిబ్బంది, వైద్యుల విధులను పర్యవేక్షిం చాల్సిన ఆర్ఎంవోలు చాలా మంది సమర్థంగా పని చేయడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ప్రధానంగా రాత్రి పూట అత్యవసర విభాగాలు, వార్డ్‌లలో పర్యటించి ఆయా ప్రాంతాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నాయి అనే సమాచారా న్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాల్సి ఉంటుంది. ఆపై వారు తగిన చర్యలు తీసుకొని పరిష్కరిస్తారు. అయితే కొందరు రాత్రి 10 గంటలు దాటితే వారి గదుల నుంచి బయటకు రావడం లేదనే విమర్శలూ ఉన్నాయి.చిన్న చిన్న కారణాలతో ప్రాణాలు పోతున్నా
హైదరాబాద్‌లోని పెద్దాసుపత్రులకు రాత్రి సమయాల్లో దాదాపుగా 20 నుంచి 30 వరకు అత్యవసర కేసులు వస్తుంటాయి. రాజధానికి చుట్టుపక్కల జరిగే ప్రమాదాలు, నలువైపుల ఉన్న జిల్లాల నుంచి ఎమర్జెన్సీ కేసులు ఈ ఆస్పత్రులకు రిఫర్ చేస్తుంటారు. ఇలాంటి కేసుల్లో గోల్డెన్ అవర్ (తొలి గంట)లోనే చికిత్సలు అందించాల్సి ఉంటుంది. సేవల్లో జాప్యం, వెంటిలేటర్లు లేకపోవడం వంటి చిన్న చిన్న కారణాల వల్ల కొన్నిసార్లు అంబులెన్సు లోనే రోగులు ప్రాణాలు విడుస్తున్న సందర్భాలు అనేకం ఉన్నాయి.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..